ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల/ఆత్మకూరు, జూలై 4 : గ్రామాలు, మండలాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని ఆయన నివాసంలో పదవీకాలం పూర్తయిన ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానన్నారు. ఆత్మకూరు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు రజనీకర్‌రెడ్డి, మమతా రవీందర్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా చల్లాను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కే కేశవరెడ్డి పాల్గొన్నారు.

మండల స్పెషలాఫీసర్ బాధ్యతల స్వీకరణ

హసన్‌పర్తి, జూలై 4 : మండల పరిషత్ కార్యాలయ స్పెషలాఫీసర్‌గా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి(డీఎంవో) మేన శ్రీను గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏపీవో విజయలక్ష్మి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9మందికి జరిమానా

సుబేదారి, జూలై 4 : హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం డ్రైంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన తొమ్మిది మందికి రూ.13,300 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ షుకూర్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.1700 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవ చేస్తా..

వేలేరు, జూలై 4 : పదవి లేకున్నా ప్రజాసేవలోనే ఉంటానని వేలేరు జడ్పీటీసీ చాడ సరితారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో ఎంపీటీసీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయంగా అవకాశం అందరికి రాకపోచ్చని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు చిరకాలం గుర్తుండేలా సేవ చేయాలని తెలిపారు. బీఆర్ఎస్ టికెట్‌తో జడ్పీటీసీగా గెలిచి కేసీఆర్ నాయకత్వంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆనంతరం సరితారెడ్డిని ప్రజలు సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మరిజె నర్సింహారావు, వైస్ ఎంపీపీ సంపత్, కో ఆప్షన్ సభ్యుడు జానీ, ఎంపీటీసీలు బత్తుల జ్యోతి, సంధ్య, మండల యూత్ అధ్యక్షుడు గోవింద సురేశ్, మాజీ సర్పంచ్‌లు రవీందర్, ధర్మారెడ్డి, మోహన్, నాయకులు భూపతిరాజ్, కొయ్యడ మహేందర్, సంపత్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాయొక్క క్లయింటు అయిన వొంటెల నమ్రతారెడ్డి, తండ్రి: వొంటెల రాంనర్సింహారెడ్డి, వయస్సు: 37 సం॥లు, నివాసము: ఇంటి నెం.2-5-44, బి.కె.రెడ్డి కాలనీ, వాటర్ ట్యాంక్, హనుమకొండ జిల్లా గారు తనకు చెందిన స్థిరాస్తి ఖాళీ ప్లాటు నెం. 228, సర్వే నెం. 27 (పార్ట్), విస్తీర్ణం: 244 చ॥గ॥ పర్వతాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి గల రిజిష్టర్ సేల్ డీడ్ దస్తావేజు నెం. 3208/1997, తేది: 03-12-1997 ద్వారా M/s. సాయి ఐశ్వర్య ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గారి నుండి ఖరీదు చేయబడిన దస్తావేజుతో పాటు లింక్ డాక్యుమెంట్లు రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 225/1997, తేది: 22-01-1997 మరియు ఇతర దస్తావేజులను ఫోటోకాపీలు తీసుకొనుటకు వెళ్లిన క్రమంలో పని ముగించుకొని ఇంటికి బయలుదేరగా అన్ని దస్తావేజులను సరిచూసుకోగా పైన తెలిపిన దస్తావేజులు కనిపించకుండా పోయినవి. దస్తావేజుల కొరకు ఎంత ప్రయత్నించినా ఫలితం లేనందున పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు ఎక్కడా లభించనందున ఇట్టి విషయమై నా క్లయింటు తేది: 10-06-2024న సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది.

కావున సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాయొక్క క్లయింటుకు సంబంధించిన పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికినచో మరియు దొరికిన వ్యక్తులు అట్టి దస్తావేజులతో ఎలాంటి లావాదేవీలు జరిపినచో నాయొక్క క్లయింట్‌నకు ఎలాంటి సంబంధం ఉండదు మరియు అట్టి దస్తావేజులతో ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపినచో అట్టి వారిపై నా క్లయింటు తీసుకోబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు పూర్తి బాధ్యులు కాగలరు.

తేది: 04-07-2024,
ఇట్లు: **సి.విద్యాసాగర్ రెడ్డి,** అడ్వకేట్,
ఇంటి నెం. 1-7-427/1, రెవెన్యూ కాలనీ, సుబేదారి,
హనుమకొండ జిల్లా. సెల్: 9849169060.

జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హనుమకొండ, జూలై 4 : వరంగల్ అర్బన్ జడ్పీ స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ ప్రావీణ్యను నియమించారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత జడ్పీ పాలకవర్గ పదవీకాలం 4వ తేదీ గురువారంతో పూర్తయింది. దీంతో శుక్రవారం నుంచి స్పెషలాఫీసర్ పాలనలోకి రానుంది. ఇక నుంచి కలెక్టర్ పర్యవేక్షణలో జడ్పీ కార్యకలాపాలు నడువనున్నాయి.

శాకంబరీ ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

వరంగల్, జూలై 4 : భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాలకు రావాలని మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. ఆలయ ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు భద్రకాళీ శేషు, సూపరింటెండెంట్ అద్దంకి విజయకుమార్ సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికీ ఆహ్వాన పత్రిక అందించారు.

కేయూ పీఎస్‌కు కంప్యూటర్లు అందజేత

హసన్‌పర్తి, జూలై 4 : కిట్స్ కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు కేయూసీ పోలీస్ స్టేషన్‌కు నాలుగు కంప్యూటర్లు, రెండు ప్రింటర్లను గురువారం విరాళంగా అందజేశారు. కంప్యూటర్లను అందజేసిన లక్ష్మీకాంతారావు, కిట్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి, ప్రొఫెసర్లు కోమల్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభాకరాచారి, ఎస్సై రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST DOCUMENT

I, MOTHUKURI MAHENDER, S/O. LATE. M.LAXMAN RAO, R/o. H.No. 2-8-638/1/1, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda Dist., Lost my **Original document bearing No. 12766/2007, Dt. 25-07-2007,** while copying in xerox at Subedari, Hanmakonda, and not traced out till today. If anybody found please cont. above address. NTW-00

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899. NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

జోరుగా ఇసుక దందా

- 10 డంపులు ఏర్పాటు చేసి యథేచ్ఛగా రవాణా
- రోజుకు రూ.5 లక్షల బిజినెస్
- సహకరిస్తున్న పోలీసులు

నయీంనగర్, జూలై 4 : ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో జోరుగా ఇసుక దందా నిర్వహిస్తున్నారు. 10 డంపులను ఏర్పాటు చేసి పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక వ్యాపారులు 5 ఎక్స్‌కవేటర్లతో వ్యాపారం సాగిస్తున్నారు. మట్టితో తయారు చేసే ఇసుక డంపుల వద్దకు రోజుకు 50 ట్రాక్టర్లు, 5 లారీల్లో లోడింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ట్రాక్టర్‌కు రూ.3,500, లారీకి రూ.8 వేలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఒక వైపు మట్టిని కడుగుతూ, మరో పక్క లోడింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతానికి ఇసుక దొరక్కపోవడంతో అటు పోలీసులు, ఇటు ఇసుకాసురులకు మంచి లాభంగా మారింది. మట్టిని పెద్ద మోటర్లతో కడిగి ఇసుకగా మారుస్తున్నారు. దీంతో తెలియని ఇంటి యజమానులు అసలు ఇసుక భావించి ఇళ్ల నిర్మాణానికి వినియోగింకుంటున్నారు. ఇసుక డంపులను ఏర్పాటు చేసిన విషయం పోలీసులకు తెలియడంతో మొద ట ఇబ్బందులు పెట్టి, ఆ తర్వాత చూసీ చూడనట్లు ఉంటున్నట్లు తెలిసింది. ట్రాక్టర్లకు రూ. 2,500, లారీలకు రూ.5వేలు, ఇసుక డంపుల నుంచి నెలకు భారీ మొత్తంలో పోలీసులకు అప్పగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, అక్రమంగా ఇసుకను తరలిస్తూ, అందుకు సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నగర శివారులో ఇంత దందా నడుస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

డంప్ వద్ద ట్రాక్టర్లలోకి ఇసుక లోడ్ చేస్తున్న జేసీబీ

మా దృష్టికి రాలేదు..

ఈ విషయం ఇప్పటివరకు మా దృష్టికి రాలేదు. తప్పు ఎవరూ చేసినా సహించేది లేదు. అక్రమంగా ఇసుకను తయారు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

– మహేందర్, సీఐ, ధర్మసాగర్

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

ఐనవోలు, జూలై 4 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా అర్చకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఒగ్గు పూజారులు మెల్కొలుపు, కల్యాణం నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో పెద్ద పట్నం వేశారు. కార్యక్రమాల్లో ఈవో నాగేశ్వర్‌రావు, ఉపప్రధాన అర్చకుడు పీ రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితులు పురుషోత్తమ శర్మ, విక్రాంత్‌జోషి పాల్గొన్నారు.

విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

కమలాపూర్, జూలై 4 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్నదని బీజేపీ మండలాధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం కమలాపూర్‌లో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు బోగి భిక్షపతి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

చెరువు కట్టకు మరమ్మతు

ఆత్మకూరు, జూలై 4 : ఆత్మకూరు పెద్ద చెరువు కట్ట మరమ్మతులను గురువారం ఎంపీపీ మార్క సుమలత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కట్ట శిథిలావస్థలో ఉండి తెగపోయే ప్రమాదం ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం నుంచి రూ.52లక్షలు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, డీఈ వేణుగోపాల్, ఏఈ జ్యోతిరాణి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

పరకాల, జూలై 4 : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడులను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి అన్నారు. పట్టణంలోని మాధారం కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సంతోష్, మహేందర్, సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

'పదవి లేకున్నా ప్రజా సేవను వీడొద్దు'

ఐనవోలు, జూలై 4 : ప్రజాప్రతినిధులకు పదవులు లేకున్న ప్రజా సేవకు మాత్రం దూరం కావొద్దని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన జడ్పీటీసీ, ఎంపీటీసీల, కో ఆప్షన్ సభ్యుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు ప్రజల శ్రేయస్సు కోసం అంకిత భావంతో పని చేశారని, పదవి ఉన్నప్పటి కంటే లేనప్పుడే ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, వైస్ ఎంపీపీ మోహన్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు మౌనిక, లక్ష్మి, అరుణ, కల్పన, రాజేందర్, సోమేశ్వర్ రావు, రాజు, గుంషావళి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

పంట పెట్టుబడి సాయం రైతుకు వరం

ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి/కమలాపూర్, జూలై 4 : పంట పెట్టుబడి సాయం రైతులకు వరమని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘ అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నా రు. గురువారం సంఘం ప్రధాన కార్యాలయంలో రైతుభరోసా పథకంపై సంఘ సభ్యుల అభిప్రాయాలు, సలహాల స్వీకరణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా పథకం పెట్టుబడి ఆధారితమైనదన్నారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ.. పది ఎకరాల్లోపు భూమి ఉన్న వారికి రైతుభరోసా వర్తింపజేయాలన్నారు. ఐటీ చెల్లింపుదారులు, తెల్లరేషన్‌కార్డు లేనివారికి సైతం అవకాశం కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో చాలా మంది రైతులు అసైన్డ్ భూమిలో పంట పండించి జీవనోపాధి పొందుతున్నారని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకుడు దామోదర్‌రెడ్డి, ఏవో అఫ్జల్‌పాషా, నోడల్ అధికారి మనోహర్, సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జైపాల్‌రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగ య్య, బేల కనుకమ్మ, కంది రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కమలాపూర్‌లోని రైతు వేదికలో రైతుల అభిప్రాయాలను జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో సేకరించారు. ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాలని, బీడు భూములకు ఇవ్వకూడదని రైతులు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగేశ్వర్ రావు, ఏడీ ఏ దామోదర్‌రెడ్డి, ఏవో లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు, నోడల్ అధికారి మథీన్ సుల్తాన్, కార్యనిర్వహణాధికారి చోటేమియా, ఏఈవోలు సరిత, వినయ్‌వర్మ, రాజు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

వరంగల్-1 డిపో అగ్రస్థానంలో ఉండాలి

50 సంవత్సరాల వేడుకల్లో ఆర్ఎం విజయభాను

హనుమకొండ చౌరస్తా, జూలై 4 : వరంగల్-1 డిపో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండాలని రీజినల్ మేనేజర్ విజయభాను సిబ్బందికి సూచించారు. వరంగల్-1 డిపో ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎం కేశరాజు భానుకిరణ్ డిపోలో కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ పాల్గొన్నారు.

ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ టీచర్లతో సీడీపీవో భాగ్యలక్ష్మి

అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం

సీడీపీవో భాగ్యలక్ష్మి

పరకాల, జూలై 4 : నూతన జాతీయ విద్యా విధానంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కానున్నదని పరకాల ప్రాజెక్టు సీడీపీవో భాగ్యలక్ష్మి అన్నారు. పట్టణంలోని గణపతి కళాశాలలో అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాజెక్టు పరిధిలోని పరకాల, ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు 35మందికి ఒక బ్యాచ్ చొప్పున 12రోజుల పాటు శిక్షణ ఇచ్చామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థుకు ఆట పాటలతో కూడిన విద్య అందిస్తామని, దీంతో వారిలో అన్ని రకాల నైపుణ్యాలు మెరుగుపడుతాయన్నారు.

పేపర్ లీకేజీ మాఫియాకు కేంద్రం వత్తాసు

- విద్యార్థి సంఘాల జేఏసీ ఆరోపణ
- విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

హనుమకొండ చౌరస్తా, జూలై 4 : దేశంలో 10 సంవత్సరాల నుంచి వివిధ పోటీ పరీక్షల పేపర్లు 65 వరకు లీకేజీ అయ్యాయని, వీటిని అరికట్టడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎన్ఎయూఐ, పీడీఎస్యూ, ఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించగా, జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, ఎస్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీశ్, పీడీఎస్యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పీడీఎస్యూ, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ రంజిత్, యూఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మాలావత్ రాజేశ్, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి బాషబోయిన వేణురాజ్, పీడీఎస్యూ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, గణేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ బాలగోని రాకేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు రాజేశ్, యూఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జస్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో ర్యాలీ తీస్తున్న విద్యార్థి సంఘాలు

నీట్ పరీక్షను రద్దు చేయాలి..

దామెర : నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో దామెరలో విద్యార్థులు ర్యాలీ తీసి మానవహారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి తిరుపతి, సభ్యులు ఎం అశోక్, మట్ట సాత్విక్, బండి రాజేశ్, పెంట పవన్, విష్ణువర్ధన్, శివ, గణేశ్, సాయిచంద్ర, విన్ను, శివకుమార్ పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి..

ఆత్మకూరు : వైద్య, విద్య ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, కేంద్ర విద్యా శాఖ మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరులో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ కరీం, ఎస్‌కే నేమాత తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

భీమదేవరపల్లి/ధర్మసాగర్/హనుమకొండ చౌరస్తా/న్యూశాయంపేట/దామెర, జూలై 4 : మండలంలోని ముల్కనూరు అంబేద్కర్ కూడలి వద్ద గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జరిగింది. పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, నాయకులు అదరి రవీందర్, గోదల సంపత్, అదరి శ్రీనివాస్, గండు సారయ్య, పాతపల్లి సంపత్ పాల్గొన్నారు. ధర్మసాగర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ధర్మసాగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య చిత్రపటానికి ఆ సంఘం నాయకుడు శాతవేని రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మ్యాకల రవి, సదానందం, కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు. హనుమకొండలోని కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు రాంరెడ్డి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుట్టి శ్యాంయాదవ్, ఆసనాల శ్రీనివాస్, లింగయ్య, రమేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో స్వామి వివేకానంద 122వ వర్ధంతి, దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మొట్ల మనోహర్, కొమురయ్య, కుమార్‌రెడ్డి, మాదారపు ఉదయ్‌కిరణ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, రవికిరణ్, వంశీకృష్ణ, రుషి పాల్గొన్నారు. అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో సమాజంలో దోపిడీ, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. సీపీ ఎం జిల్లా కార్యాలయంలో కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యుడు వాంకుడోత్ వీరన్న పాల్గొన్నారు. దామెరలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, మిర్యాల రవి, గాజా రాజు, మల్లయ్య, సమ్మయ్య, రాజయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట : దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate
రీజినల్ ఆఫీస్-I: హనుమకొండ
ఇ.నెం. 1-1-3&4, VSM కాంప్లెక్స్, 3వ అంతస్తు, వైశ్యవాడ కాలనీ, హన్మకొండ - 506004.

వాహనం వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ద్వారా వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనం కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన /ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **" అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన పైన తెలిపిన చిరునామా వద్ద **12-07-2024**న **ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల** వరకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు	వాహనం వివరణ/ మోడల్	రిజిస్టర్డ్ నెం.	రిజర్వు ధర (రూ.లో)
1	కుమార్ ట్రావెల్స్, ప్రా॥ఎస్. కుమారస్వామి, తండ్రి: బుచ్చయ్య	R